Eenadu Dt 30/05/18.

# 'మన మెట్రో ఇతర వాటికి ప్రామాణికం'

## అంతర్జాతీయ మెట్రోరైలు సదస్సులో హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి



ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో నిర్మాణం, నిర్వహణ పరంగా ఇతర మెట్రోలకు ప్రమాణికంగా నిలుస్తోందని హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి పేర్కొన్నారు. హెచ్ఎంఆర్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఫ్రెంచ్ సంస్థ కియోలిస్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో అంతర్జాతీయ మెట్రోరైలు సదస్సు నిర్వహించారు. దేశంలోని వేర్వేరు నగరాలతో పాటూ ఐరోపా, యూఎస్ఏ, ఆస్ట్రేలియా, చైనా, ఖతార్ దేశాల నుంచి సీనియర్ డైరెక్టర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వేర్వేరు మెట్రోలు అవలంబిస్తున్న, ఆచరిస్తున్న అత్యాధునిక సాంకేతికతలు, ఉత్తమమైన విధానాలు, వినూత్న పరిష్కారాలు తదితర అంశాలపై చర్చించారు. హెచ్ఎంఆర్ ఎండీ ఈ సందర్భంగా సదృశ్య ప్రదర్శన ఇచ్చారు. వినూత్న పద్ధతులు, వ్యూహాత్మక నిర్ణయాలు, సానుకూల నాయకత్వ పటిమతో ప్రాజెక్ట్ అమలులో ఎదురైన ఎన్నో సవాళ్లను అధిగమించగలిగామని ఆయన పేర్కొన్నారు. పాదాచారుల బాటల అభివృద్ధి, పచ్చదనం, ప్రయాణికులు సేదతీరేలా ఖాళీ స్థలాలు, స్ట్రీట్ ఫర్నిచర్, సర్వీస్‌లేన్లు, మెట్రో మార్గాల నుంచి ప్రయాణికులు నేరుగా రహదారిపైకి రాకుండా భద్రతా రేలింగ్ వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. మెట్రో రాకతో పాదాచారుల అనుకూల నగరంగా హైదరాబాద్ మారడాన్ని సదస్సుకు హాజరైన ప్రతినిధులు అభినందించారు. కియోలిస్ గ్లోబల్ సీఈవో బెర్నార్డ్ తబరె, గ్రూప్ ట్రాన్స్‌ఫార్మింగ్ డైరెక్టర్ అస్మ హైది, ఆసియా చైర్మన్ మార్సిలిన్ డర్రా, మధ్య ఆసియా అధ్యక్షుడు లీలా ఫ్రాన్సిస్, ఆస్ట్రేలియా చైర్మన్ డేవిడ్ ఫ్రాంక్స్, నార్త్ అమెరికా సీఈవో క్లైమెంట్ మైఖెల్, ఎల్ అండ్ టీ మెట్రో సీవోవో అనిల్‌కుమార్ సైనీ తదితరులు పాల్గొన్నారు.